
ఉప్పుగుండూరులో స్వామివారి కళ్యాణం


గుండ్లాపల్లిలో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు పరాంకుశం దీక్షితులు


ఒంగోలులోని లాయర్‌పేట షిరిడీ సాయిబాబా మందిరంలో సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

జై శ్రీరామ్


చీమకుర్తిలో పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి


మోటుమాలలోని కోదండరామస్వామి ఆలయంలో కళ్యాణంలో పాల్గొన్న దంపతులు

- మార్మోగిన శ్రీరామ నామం
- అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన రామమందిరాలు
- కన్నుల పండువలా సీతారాముల కళ్యాణాలు

ఒంగోలు మెట్రో: శ్రీరామనవమి వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రామాలయాలు, వివిధ ఆలయాలతో పాటు ఒంగోలు నగరంలోని వీధివీధిలో సీతారాముల కళ్యాణాలు నిర్వహించి అన్నదానాలు చేశారు. పలువురు దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించి సీతారాముల ఉత్సవ మూర్తులకు తలంబ్రాలు పోసి ఆనందించారు. ఒంగోలులోని సీతారాంపురంలో సీతారామస్వామి కళ్యాణంలో భాగంగా ఉదయం భక్తులచే సామూహిక గోపూజ నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు సీతారాముల కళ్యాణం శోభాయమానంగా జరిగింది. స్థానిక కొణిజేడు బస్టాండ్ దగ్గర వేంచేసియున్న సీతారామస్వామి దేవస్థానంలో కళ్యాణ క్రతువులో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సీఐ నాగరాజు పాల్గొన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో రామాలయాలలో కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు.

సంతపేట, లాయర్‌పేట సాయిబాబా ఆలయాల్లో...

ఒంగోలులోని సంతపేట షిరిడీ సాయిబాబా మందిరం, లాయర్‌పేట సాయిబాబా మందిరంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలను అట్టహాసంగా నిర్వహించారు. లాయర్‌పేట సాయిబాబా మందిరంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు ప్రధానకర్తలుగా సీతారాముల కళ్యాణం జరిపించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు రామనామాలు పఠిస్తూ కళ్యాణాన్ని వీక్షించారు. మంగమూరు రోడ్డు మర్రిచెట్లకాలనీ పోలిమేర అభయాంజనేయస్వామి దేవస్థానంలో, భగవాన్ సత్య సాయిబాబా మందిరంలోనూ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో...

బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఒంగోలులోని గడియారంవారివీధిలోని అనంత కోదండరామస్వామి దేవస్థానంలో సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు దంపతులు సామూహికంగా తలంబ్రాలు పోసి స్వామివారిసేవలో తరించారు. నిర్మల్‌నగర్ పార్క్ వద్ద స్థానిక భక్త బృందం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు, యువత, కమిటీ ప్రతినిధులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. స్థానిక సత్యనారాయణపురం దిబ్బలరోడ్డులోని అనంత కోదండరామస్వామి దేవస్థానంలో ఆలయ నిర్వాహకులు సీతారాముల కళ్యాణం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మంగమూరు రోడ్డు పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద, జిల్లా పరిషత్ కాలనీలో భక్తబృందం ఆధ్వర్యంలో, గాంధీరోడ్డు అనంత కోదండ రామస్వామి ఆలయం, గీతామందిరం దగ్గర, బాపూజీ కాంప్లెక్స్, పత్తివారివీధి, నెల్లూరు బస్టాండ్, కర్నూల్ రోడ్, గద్దలగుంట, మామిడిపాలెం, మరాఠీపాలెం, తూర్పుకమ్మపాలెం, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణాలను ఘనంగా నిర్వహించి అన్నదానాలు చేశారు. నగరంలోని ప్రముఖ ఆలయాలలో, వీధివీధినా ఎక్కడ చూసినా తాటాకు పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాలు నిర్వహించి అన్నదానాలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.


చీమకుర్తిలో ఊరేగింపుగా స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి


ఒంగోలు దిబ్బలరోడ్డులోని అనంత కోదండరామస్వామి ఆలయంలో బారులుదీరిన భక్తులు


ఒంగోలు రంగారాయుడు చెరువు కట్టపై శ్రీరామనవమి వేడుకల సందర్భంగా పానకం, వడపప్పు అందిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

వాకర్స్ ఆధ్వర్యంలో...

ఒంగోలు సబర్బన్: ఒంగోలు వాకర్స్ అండ్ జిమ్ మేట్స్ అధ్వర్యంలో స్థానిక రంగారాయుడు చెరువు కట్ట మీద శ్రీ రామనవమి వేడుకలు నిర్వహించారు. వాకర్ పైనం మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ప్రసాదాలు, పానకం, వడపప్పు పంచిపెట్టారు. లాయర్ రంగారావు, పోకూరి శేషారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ నాయుడు, సామా సుబ్బారావు, శ్రీదేవీ, భారతి, షాలిని హుస్సేన్, వెంకటేశ్వర్లు, ఆచారి, గోపాల్‌రెడ్డి, రమా, ప్రసాద్, ఝాన్సీ, ఇందిర, ఉమామహేశ్వరి, కొప్పోలు గాయత్రి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో భక్తిశ్రద్ధలతో ఆదివారం వేడుకలు నిర్వహించారు. పలు ఆలయాల్లో సీతారాములవారికి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. పండితులు, పురోహితులు వేదమంత్రాల మధ్య కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అల్లూరు, ఆలూరు, మోటుమాల, గాదెపాలెం, పాదర్తి, కొత్తపట్నం, ఈతముక్కల, రంగాయపాలెం గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల వారికి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆయా ఆలయాల్లో భక్తులు బారులుదీరారు. గాదెపాలెం శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో, మోటుమాల కోదండరామస్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అన్ని గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులకు తీర్థ ప్రసాదాలు, పానకం, వడపప్పు పంపిణీ చేశారు. మోటుమాల, రంగాయపాలెంలో సీతారాములవారి ఆలయంలో సర్పంచ్ కోడూరి గోపిరెడ్డి దంపతులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు నియోజకవర్గంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

సంతనూతలపాడు: శ్రీరామనవమి వేడుకలను సంతనూతలపాడు నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడులోని జెండా చెట్టు వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని శ్రీరామ, ఆంజనేయస్వామి ఆలయాలలో, స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నేలబొట్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకులు వి.సుబ్రహ్మణ్యం, వి.నాగసాయి కృష్ణశర్మ తదితరుల ఆధ్వర్యంలో సీతారాములు కళ్యాణాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. 14 మంది దంపతులు పూజల్లో కూర్చున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు వేమా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ, సెక్రటరీ పి.ఆంజనేయులు, కోశాధికారి వి.చినవెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి మండలంలో...

చీమకుర్తి: శ్రీరామనవమి వేడుకలను ఆదివారం చీమకుర్తిలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చీమకుర్తి బస్టాండ్ సమీపంలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో టీటీడీ అర్చకులు పరాంకుశం సాయికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. గరికమిట్టలోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, ముత్యాల హారాలు సమర్పించి వైభవంగా కళ్యాణం నిర్వహించారు. తూర్పుబజారులో నిర్వహించిన స్వామివారి కల్యాణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పాల్గొని పూజలు చేశారు. చీమకుర్తి పట్టణంలోని పలు రామాలయాలలో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


సంతనూతలపాడులో పూజలందుకుంటున్న జెండా చెట్టు వీరాంజనేయస్వామి మూలవిరాట్


ఏఎస్పీ కే నాగేశ్వరరావు దంపతులతో పూజ చేయిస్తున్న వేదపండితులు మరంపల్లి దక్షిణామూర్తి

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: మండలంలోని అన్ని రామాలయాలలో ఆదివారం సీతారాముల కళ్యాణాలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని, సీతమ్మ తల్లిని అలంకరించి కళ్యాణాలు జరిపించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు. స్వామివారి కళ్యాణ విశేషాలను వ్యాఖ్యాతలు తెలుపుతూ భక్తులను రంజింపజేశారు. పలుచోట్ల వడపప్పు, పానకం తయారు చేసి భక్తులకు అందించారు. స్వామివారి కళ్యాణానంతరం భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: శ్రీరామనవమి పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉప్పుగుండూరు కమ్మవారి శ్రీరామ మందిరంలో దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. దంపతులు పెద్ద ఎత్తున పీటలపై కూర్చున్నారు. వేద పండితులు శ్రీనివాసాచార్యులు, శ్రీపాధులు అత్యంత వైభవంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. రాత్రికి స్వామివారికి ఎడ్లబండిపై గ్రామోత్సవం నిర్వహించారు. ఓబన్నపాలెం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అన్ని గ్రామాల్లో స్వామివారి కళ్యాణాలను ఘనంగా నిర్వహించారు. చదలవాడలోని రఘునాయక స్వామి దేవస్థానంలో ఈవో దొంతా అనిల్ శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ నెల 14వ తేదీ రఘునాయకస్వామి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

ఘనంగా బూచేపల్లి జన్మదిన వేడుకలు


బూచేపల్లి శివప్రసాదరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు


జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి మేరుగు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్, నాయకులు
- పేదలు, రోగులకు అన్నదానం, పండ్ల పంపిణీ

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కుటుంబ సభ్యులు, అభిమానులు, వైఎస్సార్ సీపీ శ్రేణుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. చీమకుర్తిలోని బూచేపల్లి నివాసంలో, బూచేపల్లి కమలాకర్ పార్కు వద్ద వేడుకలు నిర్వహించారు. తల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సతీమణి బూచేపల్లి నందినితో పాటు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బూచేపల్లి ఇంటి వద్ద, కమలాకర్ పార్కు వద్ద కేక్ కట్ చేశారు. తొలుత తండ్రి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి స్మారకం వద్ద పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి మేరుగు నాగార్జున, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు చీమకుర్తిలోని బూచేపల్లి నివాసంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించి బూచేపల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వైపీ యువసేన ఆధ్వర్యంలో పలువురు అభిమానులు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బధిరుల పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం చేశారు. చీమకుర్తి, సంతనూతలపాడు మండలాలతో పాటు దర్శి నియోజకవర్గంలోని పలువురు నాయకులు బూచేపల్లి నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, చీమకుర్తి, సంతనూతలపాడు జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, దుంపా రమణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నం శ్రీధర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖరరెడ్డి, చీమకుర్తి రూరల్ మండల, సంతనూతలపాడు మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, దుంపా చెంచిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బీమన వెంకట్రావు, తప్పెట బాబూరావు, పాటిబండ్ల గంగయ్య, గోపురపు చంద్ర, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పులికొండ గ్రామంలో...

చీమకుర్తి రూరల్: చీమకుర్తి మండలంలోని పులికొండ గ్రామంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైస్ ఎంపీపీ రావి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మక్కెన రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక నాయకులు సాదినేని వెంకటరావు, గగ్గెర వెంకటరావు, వెంకటరత్నం, రావి వెంకటేశ్వర్లు, బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

చీమకుర్తి రూరల్: మండలంలోని పాటిమీదపాలెం ఎంపీపీ పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిడ్‌వెస్ట్ లిమిటెడ్ వారు విద్యార్థులకు విద్యా సామగ్రి సమకూర్చగా, స్థానిక ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పాల్గొని అందజేశారు. ముందుగా పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. హెడ్‌మాస్టర్ ఎస్‌కే శిలార్ అధ్యక్షత వహించగా, మన్నం ప్రసాద్, రాఘవరావు, కరుణాకర్‌రెడ్డి, మిడ్‌వెస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి బూచేపల్లి ప్రత్యేక పూజలు

తాళ్లూరు: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుంటి గంగ భవాని అమ్మవారికి దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పుట్టిన రోజు, శ్రీ రామ నవమి పండగ సందర్భంగా ఆదివారం బూచేపల్లి కుటుంబ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు మెట్టల బాలరాజు, పీ .విజయలక్ష్మి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ బ్రాహ్మణ అర్చకులు కామేశ్వర్ శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో గుంటపల్లి వాసు, చైర్మన్ గురుబ్రహ్మం ఆర్‌పి కె .ప్రసాద్, ఆలయ సిబ్బంది భక్తులకు వసతులు కలిగించారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ర్యాలీ


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

ఒంగోలు సిటీ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులోని చెన్నకేశవస్వామిమాన్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి చెన్నకేశవమాన్యం, సుజాతనగర్, శ్రీరామకాలనీ, వెంకటేశ్వరకాలనీ, నేతాజీకాలనీ, ఎన్‌జీఓ కాలనీ, అంజయ్య రోడ్డు, సత్యనారాయణపురం, మంగమూరు రోడ్డు, లంబాడీడొంక మీదుగా 17వ డివిజన్‌లో ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు, నాయకులు యోగయ్య యాదవ్, డాక్టర్ నరసింహారావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో...

సంతనూతలపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బాలినేని కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొని బీజేపీ జెండా ఆవిష్కరించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ దండి శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పి.లక్ష్మణ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బత్తుల ఆనంద్ కుమార్, మండల మాజీ అధ్యక్షుడు తెల్లమేకల శ్రీనివాసరావు, పి.సుబ్బారావు, మందాడి సుబ్బారావు, బాలినేని చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో...

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడులో బీజేపీ మండల కన్వీనర్ పాద అపర్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, పొగాకు బోర్డు సభ్యుడు పాద వరప్రసాద్, నాయకులు పెంట్యాల సుబ్బారావు, టీగ్రా, కందిమళ్ల రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల చలివేంద్రాలు ప్రారంభం

సంతనూతలపాడు: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో శిఘాకొల్లి కోటంశెట్టి, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, బెంగళూరుకు చెందిన ఇంజినీర్ శిఘాకొల్లి సత్యనారాయణ ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షుడు వేమా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శిఘాకొల్లి సత్యనారాయణ, సెక్రటరీ పబ్బిశెట్టి అంజనేయులు, కోశాధికారి వేమా చిన వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో...

సంతనూతలపాడు బస్టాండ్ ప్రాంగణంలో వాసవీ క్లబ్, వాసవీ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం వాసవీ క్లబ్ జోనల్ చైర్మన్ పబ్బిశెట్టి గోవర్ధన్ ప్రారంభించారు. సంతనూతలపాడుకు చెందిన జి.వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు, వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధి జీఎల్ ప్రసాదరావు, తదితరులు ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదటిరోజు సంతనూతలపాడుకు చెందిన శిఘాకొల్లి వెంకటేశ్వర్లు అలియాస్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజేష్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్టీసీ ఎంఎఫ్ పి.నాగరాజు, వాసవీ క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శివేమూరినాగేంద్ర ప్రసాదరావు పాల్గొన్నారు.

గొప్ప ఆదర్శాలకు ప్రతీక.. శ్రీరామనవమి

- ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు టౌన్: సీతారాముల కళ్యాణం కేవలం ఒక వివాహ వేడుక మాత్రమే కాదని, గొప్ప ఆదర్శాలకు ప్రతీకగా నిలుస్తుందని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు క్వార్టర్స్‌లోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య సంప్రదాయబద్ధంగా మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాలను, సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం పరిపూర్ణ మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని చెప్పారు. సీతారాముల జీవిత చరిత్ర ప్రజలందరికీ ఆదర్శనీయమని, కరుణ, దయ, నీతి, చిత్తశుద్ధి, ప్రేమ, ధర్మం, సత్యం ఆచరించి మార్గదర్శకంగా నిలవాలని కోరుకున్నారు. శ్రీరామనవమి పండుగను ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, టూటౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు, తాలూకా సీఐ అజయ్ కుమార్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యం.రమణ దీక్షితులు, యం.దక్షిణామూర్తి సీతారామచంద్రస్వామి భక్త జన సేవా సమితి సభ్యులు, పోలీసు సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.